### బాల త్రిపుర సుందరీదేవిగా జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి



దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జూబ్లీహిల్స్‌లోని శ్రీపెద్ద మ్మతల్లి ఆదివారం బాల త్రిపుర సుందరీ దేవి అవతారంలో భక్తు లకు దర్శనమిచ్చారు. ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి విశేష అభిషేకం నిర్వహించారు. నగరం నలుమూలల నుంచి పెద్దఎత్తున భక్తులు అమ్మవారి ఆలయానికి పోటెత్తడంతో రద్దీ నెలకొన్నది.

– బంజారాహిల్స్, అక్టోబర్ 15

### బాల త్రిపుర సుందరీదేవిగా అమ్మవారు



దసరా పండుగను పురస్కరించుకొని సికిం ద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహంకాళి అమ్మవారి దేవాలయంలో దేవీ నవరాత్రోత్సవాలు ఆది వారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయంలో ఉదయం 6 గంటలకు అభిషేకం, 9:30 గంటలకు చండీహోమం చేశారు. విశేష పూజలతో ఆలయాలు కిటకిటలా డాయి. వేడుకల మొదటి రోజున ఉజ్జయినీ మహంకాళి అమ్మవారు శ్రీబాల త్రిపుర సుందరీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కొలువుదీరిన అమ్మవారిని భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించారు.

– బేగంపేట్, అక్టోబర్ 15

## బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ ఖాయం : ఎమ్మెల్సీ కవిత




ప్రచార కారును ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ కవిత

చిక్కడపల్లి, అక్టోబర్ 15 : వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని ఎమ్మెల్సీ కవిత అన్నారు. సీఎం కేసీఆర్ వీరాభిమాని రామప్రతాప్ రాయ్ శ్రీవాస్తవ్ తయారు చేయించిన గులాబీ రంగు కారు ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రచారం చేస్తున్నారు. కాగా, ఆదివారం ఈ కారును ఎమ్మెల్సీ కవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పార్టీ గెలుపునకు ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాల న్నారు. రామప్రతాప్ రాయ్ శ్రీవాస్తవ్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ పథకాలు ప్రచారం చేపడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి సబితారెడ్డి గెలుపును కాంక్షిస్తూ

## అమ్మవారికి బంగారం సమర్పణ

మహేశ్వరం, అక్టోబర్ 15: మంత్రి సబితా ఇంద్రారెడ్డి మరోసారి మహేశ్వరం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలువాలని కోరుతూ సహకార బ్యాంక్ చైర్మన్ మంచె పాండుయాదవ్ నాగారంలోని దుర్గామాతకు 12 గ్రాముల బంగా రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి గెలుపే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండారు లావణ్య లింగం, ఎంపీటీసీ కుండె వెంకటేశ్, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు శివకుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

సండే సందడిగా..

'నమస్తే తెలంగాణ', 'తెలంగాణ టుడే' ఆధ్వర్యంలో లక్కీ డ్రా విజేతలు పేర్లు విడుదల

# దసరా షాపింగ్ బొనాంజా




అమీర్‌పేట్, అక్టోబర్ 15 : దసరాకు షాపింగ్ చేయాలనుకునే వారు త్వరపడండి.. నమస్తే తెలం గాణ, తెలంగాణ టుడే సంయుక్త ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న దసరా షాపింగ్ బొనాంజా సందడిగా సాగుతున్నది. నగరంలో వివిధ భాగస్వాముల ఔట్‌లెట్లలో ఈ షాపింగ్ బొనాంజా ఈనెల 18వ తేదీ వరకు కొనసాగనున్నది. ఎంపిక చేసిన ఔట్‌లె ట్లలో ప్రతిరోజు లక్కీ డ్రా తీసే కార్యక్రమం కొనసా గుతున్నది. ఆదివారం అమీర్‌పేట్ చందనా బ్రదర్స్ షోరూమ్‌లో ఆద్యంతం సందడిగా జరిగిన 6వ రోజు డ్రా కార్యక్రమంలో ఐదుగురు విజేతలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో చందనా బ్రదర్స్ సిటీ హెడ్ అనిల్ పాల్గొని మొదటి డ్రా తీయగా, జీఆర్ 2 యాడ్స్ అధినేత జి.రాజేశ్వర్, చందనా బ్రదర్స్ అమీర్‌పేట్ స్టోర్ హెడ్ సతీశ్, నమస్తే తెలంగాణ ఏజీఎంలు మిగిలిన డ్రాలు తీశారు.

### విజేతలు వీరే...

ఆదివారం నాటి డ్రాలో విజేతల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మొదటి బహుమతిని బి.జయంత్‌రెడ్డి, 2వ బహుమతిని వి.అంజనే యులు, 3వ బహుమతిని లక్ష్మీనివాస్, 4వ బహు మతిని సంతోష్, 5వ బహుమతిని శైలజ దక్కించు కున్నారు. ఈ నెల 20న నగరంలో జరిగే ఈవెం ట్‌లో బంపర్ బహుమతిగా నిస్సాన్ మాగ్నెట్ కారును దక్కించుకునే విజేతను ఎంపిక చేయడం జరుగుతుంది.

### లక్కీడ్రాను సద్వినియోగం చేసుకోండి



దసరా షాపింగ్ చేస్తూనే లక్కీ డ్రాలో బహుమతులు గెలుచుకోవాలనుకుంటున్న కస్ట మర్లు ప్రతిరోజు నమస్తే తెలంగాణ దినపత్రికలో నగరంలోని ఔట్‌లెట్లకు సంబంధించిన వివరాలు ఉంటున్నాయి. ఈనెల 18వ తేదీతో దసరా షాపింగ్ బొనాంజా ముగుస్తుం దున కస్టమర్లు మిగిలిన నాలుగు రోజుల్లో షాపింగ్ చేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఎంపిక చేసిన ఔట్‌లెట్లలో జరిగే షాపింగ్‌లో కస్టమర్లకు నమస్తే తెలంగాణ కూపన్లు అందివ్వడం జరుగుతుంది. వాటిని కస్టమర్లు తమ పేరు, చిరునామా, ఫోన్ నంబర్ రాసి అక్కడే డ్రాప్ బాక్స్‌లో వేయాల్సి ఉంటుంది. నగర వినియోగదారులు ఎంతో ఉత్సాహంగా ఈ డ్రాలో పాల్గొంటుండటం అభినందనీయం..

– సింగీతం రామకృష్ణ, ఏజీఎం, నమస్తే తెలంగాణ

### ఆసక్తి చూపుతున్న కస్టమర్లు..



నమస్తే తెలంగాణ, తెలం గాణ టుడే సంయుక్త ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న దసరా షాపింగ్ బొనాంజా కోసం కస్టమర్లు ఆసక్తిగా ఎదురుచూ స్తున్నారు. షాపింగ్ సమ యంలో ఆయా మాల్స్ ఇస్తుండే రాయితీలే కాకుండా లక్కీ డ్రా నిర్వహిస్తున్న నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడేల దసరా షాపింగ్ బొనాంజాలో కూడా లక్కీ డ్రాలో కూడా బహుమ తులు పొందే వీలుండటంతో నగరంలో ఎంపిక చేసిన ఔట్‌లెట్లలో కస్టమర్లు షాపింగ్ చేసేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు.

– జి.రాజేశ్వర్, జీఆర్ 2 యాడ్స్ అధినేత

### ఉత్సాహంగా పాల్గొంటున్నారు..



దసరా షాపింగ్ బొనాంజా కూపన్లను కస్టమర్లు అడిగి తీసు కుంటున్నారు. ప్రతియేటా చందనా బ్రదర్స్‌లో షాపింగ్ చేసే కస్టమర్లతోపాటు కొత్త కస్ట మర్లు కూడా నమస్తే తెలం గాణ, తెలంగాణ టుడే షాపింగ్ బొనాంజా కూపన్లు అడిగి తీసుకుంటున్నారు. గత కొన్నేండ్లుగా చందనా బ్రదర్స్ షాపింగ్ సెంటర్లలో నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే షాపింగ్ బొనాం జాలో ప్రతిరోజు ఐదు బహుమతులతోపాటు బంపర్ బహుమతిని కూడా గెల్చుకునే అవకాశాలు ఉండ టంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

– సతీశ్, చందనా బ్రదర్స్ అమీర్‌పేట్, మేనేజర్

విపక్షాల దిమ్మ తిరిగేలా..

ప్రజాక్షేత్రంలో 45 రోజులు అనుసరించాల్సిన విధానాలపై నేడు సీఎం కేసీఆర్ దిశానిర్దేశం

# ప్రచారంలోకి బీఆర్‌ఎస్

- నేడు జిల్లా పార్టీ కార్యవర్గ సమావేశం.. రేపటి నుంచి పాదయాత్రలు
- జనరంజక మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించనున్న అభ్యర్థులు
- నేడు బీ ఫామ్‌లు అందుకోనున్న గ్రేటర్ అభ్యర్థులు

సిటీబ్యూరో, అక్టోబర్ 15 (నమస్తే తెలంగాణ) : ఎన్నికల కదన రంగంలో బీఆర్‌ఎస్ సత్తా చాటుతు న్నది. విపక్ష పార్టీలకు దిమ్మతిరిగే వ్యూహాలతో ప్రచా రంలో దూసుకుపోతున్నది. అభ్యర్థుల ఎంపికలోనూ తలమునకలవుతున్న విపక్ష పార్టీలు, ప్రకటించిన కొన్ని స్థానాల్లోనే భగ్గుమంటున్న నేతలను సర్దిచెప్పుకోలేక ఎన్నికల క్షేత్రంలో ప్రజాదరణకు దూరంగా ఉన్న పరి స్థితి. అధికార పార్టీ మాత్రం ఆగస్టు 21వ తేదీనే అభ్య ర్థులను ప్రకటించడం, అన్ని పార్టీల కంటే ముందు గానూ అభ్యర్థులకు బీ-ఫాంల అందజేత, పార్టీ ఎన్ని కల మ్యానిఫెస్టో విడుదల చేసి తనదైనశైలిలో ప్రచా రంలో ముందు వరుసలో ఉన్నది. అంతేకాకుండా వచ్చే 45 రోజుల పాటు ప్రజల్లో ఉండటం, భారీ మెజా ర్టీతో గెలుపొంది హ్యాట్రిక్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయ డమే లక్ష్యంగా అస్త్రశస్త్రాలతో కదనరంగంలోకి అభ్యర్థు లను రంగంలోకి దింపింది.

### అభ్యర్థులకు సీఎం కేసీఆర్ దిశానిర్దేశం

పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచారంలోకి దిగడం, ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహాలు, బీఫామ్స్ నింపే విషయంలో ఏం చేయాలి? ఏం చేయ కూడదు అనే విషయంపై సీఎం కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. అంతేకాకుండా సీఎం కేసీఆర్ అభ్యర్థులకు పలు కీలక సూచనలు జారీ చేశారు. అంతా తమకే




నగర రహదారులపై ఆదివారం బీఆర్‌ఎస్ ప్రచార రథం

తెలుసు అన్నట్లు ప్రవర్తించొద్దంటూ చెప్పారు. హడావు డిలో బీఫామ్స్ తప్పుగా నింపొద్దని, ఆ తరువాత టెక్ని కల్ ఇష్యూస్ వస్తాయని అలర్ట్ చేశారు. పార్టీకి సంబం ధించి న్యాయ కోవిదులు ఉన్నారని, సమస్యలుంటే వారి దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఎన్నిక, ఎన్ని కకు కొత్త నిబంధనలు వస్తున్నాయని, పార్టీకి అందుబా టులో ఉన్న న్యాయవాదులను సంప్రదించి అవసర మైన సాయం తీసుకోవాలన్నారు. అంతేకాకుండా ప్రతి ఇంటికి బీఆర్‌ఎస్ పార్టీ గడిచిన పదేండ్లలో చేసిన అభి వృద్ధి, పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టోను ప్రజలకు వివ రించాలని అభ్యర్థులకు సీఎం కేసీఆర్ చెప్పారు. ప్రతి విషయంపై అభ్యర్థులు క్లారిటీతో ఉండాలన్నారు.

### 45 రోజుల పాటు.. పకడ్బందీ వ్యూహాలు

పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ సూచించిన విధంగా రెట్టింపు ఉత్సాహంతో 45 రోజులపాటు ప్రజాక్షేత్రం లోకి దిగుతున్నారు. సోమవారం మంత్రి తలసాని శ్రీని వాస్ యాదవ్ అధ్యక్షతన జలవిహార్‌లో పార్టీ జిల్లా బీఆర్‌ఎస్ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహిస్తు న్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గాల వారీగా ఇన్ చార్జిలు, పార్టీ ముఖ్య నేత లతో 45 రోజుల ప్రణాళిక లకు సంబంధించి బాధ్య తలు అప్పగిస్తారు. ఇప్పటికే నియోజకవర్గ ఇన్‌చార్జిలను నియమించారు. డివిజన్‌కు రెండు పార్టీ కార్యాలయాలు ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన వార్‌రూం కేంద్రం ర్యాలీలు, బహిరంగ సభలకు సంబం ధించిన ముందస్తు అనుమ తులు, అభ్యర్థుల ప్రచారం, నేతలు, కార్యకర్తల మధ్య సమన్వయం, రోజువారీ ప్రచార శైలి, ప్రతిపక్షాలను దీటుగా ఎదుర్కొనే ప్లాన్ తదితర అంశాలను రోజువారీ నివేదిక పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌కు అందజేయడం లాంటి వాటితో భారీ మెజార్టీతో గెలిచేలా వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు.

### గ్రేటర్ అభ్యర్థులకు నేడు బీ ఫామ్‌లు

తెలంగాణ భవన్‌లో 51 మందికి బీ-ఫామ్‌లను అందజేసిన పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ మిగిలినవి సోమవారం ఇస్తానని ప్రకటించారు. ఈ మేరకు హైద రాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలకు సంబంధించిన పార్టీ అభ్యర్థులు సోమవారం అందుకో నున్నారు. పాదయాత్ర షెడ్యూల్ ఖరారు చేసుకోవడం, భారీ మెజార్టీ లక్ష్యంగా ప్రచారాన్ని నిర్వహించను న్నారు. పార్టీ మ్యానిఫెస్టోతోపాటు నియోజకవర్గ ప్రగ తిని కరపత్రంగా ముద్రించి కండ్లముందు కనిపిస్తున్న అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలంటూ ప్రజ ల్లోకి వెళ్లనున్నారు. ప్రజల మద్దతుతో గులాబీ జెండాను మరోసారి ఎగరేస్తామని బీఆర్‌ఎస్ అభ్య ర్థులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.